www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 6 ఏప్రిల్ 2023



ప్రథమ చికిత్సపై పిఎంపిలకు మూడు రోజుల శిక్షణ

ప్రజాశక్తి- రామచంద్రపురం

గ్రామీణ ప్రాంతాల్లోప్రథమ చికిత్సలు అందించే పీఎంపీలకు ఈ వారంలో కాకినాడ రెడ్ క్రాస్ సొసైటీ వారిచే ఫస్ట్ ఎయిడ్ శిక్షణ ఇస్తారని రామ చంద్రపురం మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. పీఎంపీ అసోసియేషన్ రామచంద్రపురం, కె.గంగవరం మండలాల సమావేశం బుధవారం ద్రాక్షా రామ మార్కెట్ యార్డ్ లో జరిగింది. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ మూడు రోజులు ఉంటుందన్నారు. ప్రతి పీఎంపీ ఈ అవకాశం వినియోగించు కోవాలన్నారు. కాకినాడకు చెందిన మౌర్య హాస్పిటల్ వారిచే అవగాహన సదస్సు జరిగింది. కె.గంగవరం, రామచంద్రపురం మండలాల గ్రామీణ వైద్యులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

అమలాపురంలో ట్రాఫిక్ అగచాట్లు

- రోడ్ల పక్క యథావిధిగా ఆక్రమణలు
- ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న పట్టణవాసులు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణంలో ప్రజలకు ట్రాఫిక్ అగచాట్లు తప్పడం లేదు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడి సంవత్సర కాలం పూర్తయింది. అయినా కూడా ఇంకా జిల్లాకు బాల అరిష్టాలు తప్పడం లేదు. జిల్లాలో నేటికీ పలు సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య పట్టణంలో జఠిలంగా మారింది. అమలాపురం జిల్లా కేంద్రంగా మారినా కూడా ట్రాఫిక్ సమస్య పట్టణాన్ని పట్టి పీడిస్తుంది. అమలాపురంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ప్రధానంగా ఇరుకు రహదారులు నిబంధనలు పాటించని వాహన చోదకులు సరైన పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడం రహదారిపైనే పార్కింగ్ చేయడం మరోవైపు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమణలు ప్రధాన కారణంగా ఉన్నాయి.

దీంతో సాధారణ ప్రజలు ఏదైనా పనిపై రోడ్డుపై అడుగు పెట్టాలంటే హడలెత్తిపోతున్నారు. ఏ ప్రధాన కూడలికి వెళ్లినా ఈ ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని ఉక్కిరిబిక్కిర వాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా అమలాపురం పట్టణంలో సుబ్బారాయుడు చెరువు నుండి హైస్కూల్ సెంటర్, శ్రీరాంపురం, ముస్లిం వీధి, ముమ్మిడివరం గేట్, నల్ల వంతెన, ఎర్ర వంతెన, కె.అగ్రహారం, గడియార స్తంభం సెంటర్, ఆర్టిసి బస్టాండ్, ఈదరపల్లి వంతెన వంటి ప్రధాన రహదారుల్లో నిత్యం వాహనాలు నిలిచి ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారవుతుంది. నగరంలో ప్రధాన కూడలలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ ఏర్పాటు చేశారు కానీ సాంకేతిక కారణాలతో ఇంకా ప్రారంభించలేదు. ప్రస్తుతానికి ట్రాఫిక్ సిబ్బందితోనే ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌లో



అమలాపురం బస్టాండ్ వద్ద వాహనాల రద్దీ

నియంత్రించడం జరుగుతుంది. ప్రస్తుతం అమలాపురం పట్టణం జిల్లా కేంద్రం అయింది. ప్రధాన కూడళ్లలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ పునరుద్ధరించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పట్టణంలో మూడు వంతెనలు నిర్మిస్తే ..

అలాగే ఈదరపల్లి, నల్ల వంతెన, ఎర్రవంతెన ప్రాంతాల్లో ఇప్పుడున్న వంతెనలు కాకుండా అదనంగా మరో మూడు వంతెనలు నిర్మిస్తే ఈ ట్రాఫిక్ సమస్య చాలా వరకు పరిష్కారం అవుతుందని అధికారులకు తెలుసు కానీ ఆ విధంగా చర్యలు చేపట్టడం లేదు. మున్సిపాలిటీ వారు గతంలో రోడ్లకు రెండు వైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు చేసే పని ప్రారంభించినా, మరలా ఆక్రమణదారులు యథావిధిగా రోడ్డుకి రెండువైపులా ఉన్నా ఖాళీ స్థలం లో అక్రమిస్తున్నారు. ప్రధానంగా అమలాపురం పట్టణంలోకి



ఈదరపల్లి వంతెన వద్ద రోడ్డు పక్కన ఏర్పాటుచేసుకున్న దుకాణాలు

ప్రవేశించడానికి ఈదరపల్లి వంతెన వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీతో వాహనాలు ఎక్కడికక్కడ గంటలకు నిలిచిపోతున్నాయి. అలాగే సాయంత్రం వేళలో పట్టణంలో ఉన్న కళాశాలలు, పాఠశాలలకు చెందిన బస్సులు ఒకే సమయంలో అన్ని బస్సులు రోడ్లపైకి రావడంతో సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. అలాగే సరుకు తరలించే భారీ వాహనాలు అమలాపురం పట్టణంలోకి అనుమతి లేకున్నా ట్రాఫిక్ సిబ్బంది చేతివాటంతో అక్కడక్కడ పట్టణంలోనికి ప్రవేశించిన లారీలు ట్రాఫిక్ సమస్యకు మరో కారణం అవుతున్నాయి. అమలాపురం పట్టణంలో రోడ్లు పూర్తిగా వెడల్పు చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రధాన కూడళ్లలో సిగ్నల్ లైట్లు వ్యవస్థ మెరుగుపరచాలని వన్ వే నిబంధనలు అమలు చేస్తే కొంత ట్రాఫిక్ సమస్య తగ్గవచ్చు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

గ్రావెల్ లారీలతో తప్పని అవస్థలు

చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు

ప్రజాశక్తి - మండపేట

మైనింగ్ శాఖ అధికారుల ఆదేశాలు బేఖాతార్ చేస్తూ గ్రావెల్ రవాణా సాగిస్తున్న నేపథ్యంలో ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. పొల్యూషన్ నిబంధనల ప్రకారం ఇసుక, మట్టి, గ్రావెల్ తరలించే లారీలు ఆ వాహనాల వెనుక వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా టార్పల్ (బరకం) తదితర ఏర్పాట్లు చేయాలి. కాని నిబంధనలు పాటించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండపేట, రాజానగరం మండలాల్లోని ద్వారపూడి, కేశవరం, కొత్తతుంగపాడు, పాతతుంగపాడు, జి.యర్రపాలెం, కొండ గుంటూరు గ్రామాల పరిధిలో గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న నేపథ్యంలో భారీ వాహనాలు మండలంలోని ద్వారపూడి వయా కేశవరం, జేగురుపాడు, ఏడిద, గుమ్మలేరు, మండపేట తదితర ప్రాంతాలకు గ్రావెల్ తరలిస్తున్నారు. అయితే కనీస నిబంధనలు పాటించకపోవడంతో



టార్పల్ తప్పకుండానే గ్రావెలను తీసుకెళ్తున్న లారీ

వాహనదారుల కళ్లలోకి దుమ్ము వచ్చి చేరుతుండటంతో వ్యాధులతో బాధపడు తున్నామని ప్రజలు అంటున్నారు. అంతేకాకుండా నెంబరు ప్లేట్లు లేకుండానే కొన్ని గ్రావెల్ పై బరకం లేకుండా రోడ్లపై పరుగులు తీస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోనట్లు వ్యవహరిస్తున్నారని ప్రమాదం జరిగే వాహనాన్ని గుర్తించడం సాధ్యం కాదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

హైటెక్ విధానంలో వాహనాల లెక్కింపు

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ రహదారిపై వార్షిక వాహనాల లెక్కింపు హైటెక్ విధానంలో సులభతరమైంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వాహనాల లెక్కింపు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఇప్పుడు మరింత సులభతరంగా చేపడుతున్నారు. అయితే గతంలో రోడ్లపై మ్యాన్ పవర్ ద్వారా ఎన్ని వాహనాలు వెళుతున్నాయి, వస్తున్నాయనేది రాసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారి నూతన పద్ధతి వచ్చింది. అది జాతీయ రహదారిపై రెండు వైర్లు అమర్చి వాటికి సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే వాహనాల సంఖ్యతో పాటు వాటి వివరాలు పూర్తిగా నమోదవుతాయి. అంతేకాకుండా ఆ వాహనాల బరువు కూడా స్పష్టంగా తెలుస్తుంది. ఇందులో ద్విచక్ర వాహనాల నుంచి భారీ ట్రాలీల వరకు అన్ని రకాల వాహనాలు లెక్కింపు ఈ ఆధునిక విధానంతో స్పష్టంగా వెల్లడవుతుందని హైవే అధికారులు అంటున్నారు. ఈ వాహనాల రాకపోకల సర్వే ప్రకారం రోడ్ల పటిష్ట పర్చడం, విస్తరించడం వంటివన్నీ కేంద్ర రహదారులు, మంత్రిత్వ శాఖ పరిశీలించి, చర్యలు చేపడుతుం దన్నారు. మండలంలోని చెముడులంక నాలుగు లైన్ల జాతీయ రహదారిపై ఈ సర్వే వైర్లు, సిసి కెమెరా ఏర్పాటు చేయడంతో పలువురు ప్రయాణికులు ఆశ్చర్యంగా చూస్తు ఏమిటిది అని ప్రశ్నిస్తున్నారు.



చెముడులంక వద్ద ఏర్పాటు చేసిన వైర్లు, సిసి కెమెరా

మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

మహిళలకు రక్షణ కల్పించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. అమలాపురం పట్టణంలో మున్సిపల్ కాలనీలో మంగళవారం ఇద్దరు మహిళల పై సైకో జరిపిన దాడి ఘటన పై బుధవారం జిల్లా అడిషనల్ ఎస్‌పి లతా మాధురి, జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ కు ఐద్వా జిల్లా కార్యదర్శి టి.వరలక్ష్మి ఫిర్యాదు చేశారు. అమలాపురం లో ఇంకా ఎనిమిది మంది సైకోలు ఉన్నట్లు సమాచారం వచ్చిందని దీనిపై నిఘా పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎండి అమిదునిష, సిహెచ్.దేవి, రమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



ఎఎస్‌పి లతామాధురికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

90 మందికి ఉచిత గుండె వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

వాడపాలెం లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 90 మందికి గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. మండల పరిధిలోని వాడపాలెం గ్రామంలో బైర్రాజు ఫౌండేషన్ వద్ద గ్రామ సర్పంచ్ త్సమా బాబు ఆధ్వర్యంలో డాక్టర్ వైవి.రావు హాస్పిటల్ విజయవాడ వారిచే జరిగిన ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. గుండె వైద్య పరీక్షలు నిర్వహించిన వారిలో వారిలో 22 మందికి చికిత్స అవసరమని వైద్యులు తెలిపారు. నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు వైద్యశిబిరాన్ని సందర్శించారు. ఈ క్యాంపులో పరీక్షలు చేయించుకున్న వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ,గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించిన సర్పంచ్ త్సమా బాబును,క్యాంపు కోసం కషి చేసిన అందరినీ ఆయన అభినందించారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ఇల్లు కూల్చివేత దోషులను అరెస్టు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చల్లపల్లిలో ఇటీవల దౌర్జన్యంగా ఇల్లు కూల్చివేసిన దోషులను తక్షణం అరెస్టు చేసి ఇంటి యజమాని గొలకోటి నాగలక్ష్మికి న్యాయం చేయాలంటూ టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఉప్పలగుప్తంలో బుధవారం టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అధికార బలంతో అన్యాయంగా ఇంటిని కూల్చివేతకు ప్రధాన కారణమైన దంగేటి రాంబాబును తక్షణం అరెస్టు చేసి అతని దౌర్జన్యాల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో సన్నవిల్లి సర్పంచ్ చిక్కం పెదబాబు, అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గొలకోటి చిన్న, తెలుగు రైతు మండల అధ్యక్షులు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, టిడిపి నాయకులు రవణం మధు,పండు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



'ఆసరా'లో డ్వాక్రా సంఘాలకు రూ. 25 వేల కోట్ల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం కింద మహిళా స్వయం శక్తి సంఘాలకు రూ.25,500 కోట్లు పంపిణీ చేసిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. వైఎస్ఆర్ ఆసరా పథకం మూడవ విడత చెక్కు పంపిణీ రామచంద్రపురం పట్టణ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో లబ్ధిదారులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. స్వచ్ఛ, సేవ, స్నేహ రామచంద్రపురం దిశ గా అనేక అభివృద్ధి పనులతో ముందుకి వెళుతున్నామన్నారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి వచ్చే రోగులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రామచంద్రాపురం అర్బన్ లో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద మూడో విడత 5976 మంది లబ్ధిదారులు రూ. 6 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. రాష్ట్రం లో పొదుపు సంఘాలు 99.95శాతం రుణాలను చెల్లిస్తూ రికవరీలో దేశానికే రోల్ మోడల్ గా ఉన్నారని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్ చిత్రపటానికి మంత్రితో పాటు మహిళా ప్రతినిధులు క్షీరాభిషేకం చేశారు.సమావేశంలో పురపాలక సంఘం అధ్యక్షులు గాదంశెట్టి శ్రీదేవి, కౌన్సిలర్స్, స్థానిక అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



రామచంద్రపురం పట్టణ మహిళలకు చెక్కు అందిస్తున్న మంత్రి వేణు

డ్వాక్రా సంఘాలకు 'వైఎస్ఆర్ ఆసరా'

అమలాపురం పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు బాసటగా వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు అమలాపురం అర్బన్ మండల పరిధిలో డ్వాక్రా సంఘాలకు మూడో విడత ఆసరా నిధులు పంపిణీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డ్వాక్రా సంఘాల ఆర్థిక పరిపుష్టికి ఆర్థిక స్వావలంబన దిశగా పలు సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళల పేరిట అందిస్తోందన్నారు. అమలాపురంలో రూ.22 కోట్ల నిధులకుగాను మూడు విడతలు గా రూ.16 కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా నేరుగా ఎకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు. కాపు నేస్తం నేతన్న నేస్తం తదితర సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. రెండు లక్షల కోట్లు లబ్ధిదా రులు ఖాతాలకు జమ చేసింద న్నారు. ప్రతి పథకం కుటుం బాల ఆర్థిక స్థితిగతులు మెరుగు దలకు చేయూత నిస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ అధ్యక్షులు రెడ్డి సత్య నాగేంద్ర మణి, దృశ్యకళల అకాడమీ చైర్మన్ కుడిపూడి సత్య శైలజ, ఎంపిపి కె.భాగ్యలక్ష్మి, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో చెక్కు అందజేస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

స్థల వివాద పరిష్కారానికి సహకరిస్తాం

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని కలువపువ్వు సెంటర్లో జామీయా మసీదు స్థలం వివాద పరిష్కారానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. స్థల సమస్యను రాజకీయం చేసి లబ్ధి పొందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. జామీయా మసీదు పక్కన జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై వివాదం నెలకొన్న విషయం విదితమే. తమ మసీదుకు చెందిన కొంత స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని ముస్లిం పెద్దలు ఆరోపిస్తుండగా, తమ డాక్యుమెంట్ల మేరకు నిర్మాణం చేసుకుంటున్నామని భవన యజ మానులు అంటున్నారు వివాదం నెల కొన్న స్థలాన్ని బుధవారం ఎంఎల్‌సి తోట పరిశీలి ంచారు. మసీదు పెద్దలు అల్తాఫ్, సయ్యద్ రబ్బానీ, మైనర్ బాబు, సల్మాన్ హుస్సేన్ తదితరులతో మాట్లాడారు. తమ స్థలాన్ని ఆక్ర మించి నిర్మాణం చేస్తున్నారని వారు ఆయనకు వివరించారు. ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ ఇప్పటికే స్థల సమస్యపై వక్ఫ్ బోర్డు, మున్సి పల్, రెవెన్యూ అధికారులు పనిచేస్తున్నా రన్నారు. సమస్యను సామర స్యపూర్వకంగా పరిష్కరించేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. మసీదు కమిటీ పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్‌సి తోట

అక్రమ నిర్మాణంపై న్యాయ పోరాటం

స్థానిక కలువ పువ్వు సెంటర్లోని జామియా మసీదు స్థలంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై న్యాయ పోరాటం చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అక్రమ కట్టడంపై జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర వక్ఫ్ బోర్డు సిఇఒ అబ్దుల్ ఖాదిర్ కు వినతి పత్రం అందజేశానన్నారు. వక్ఫ్ బోర్డుకు చెందిన ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశాలు వచ్చాయన్నారు. అధికారులు స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తానని కామన అన్నారు. అక్రమ నిర్మాణ స్థల సమస్యను రాష్ట్ర వక్ఫ్ బోర్డు వరకూ తీసుకు వెళ్లిన కామనను ముస్లిం పెద్దలు కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

విజేతలకు అభినందన

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్రస్థాయి, కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ద్వారపూడి సర్పంచ్ ఈతకోట కిన్నెర రవికిషోర్, ఉపసర్పంచ్ తులా శేషరావులు బుధవారం ఒక ప్రకటనలో అభినందించారు. ఈనెల 2న రాజమహేంద్రవరంలో విక్టోరియా డబుల్ డ్రాగన్ కుంగ్‌ఫూ సంస్థ నిర్వహించిన పోటీల్లో మండలంలోని ద్వారపూడి వారియర్ మోంక్స్ కుంగ్ఫూ సంస్థకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనపరిచి బహుమతులు సాధించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బోనం వెంకటరత్నం, వారియర్ మోంక్స్ కుంగ్ఫూ అధ్యక్షులు కోళ్ల మురళీకష్ణ, ఫౌండర్ వి.ఎల్. వెంకటరెడ్డి, కుంగ్ఫూ మాస్టర్ కె.సత్తిబాబు, కుంగుఫూ కోచ్ సాయి, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండపేట మండల సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు అధ్యక్షతన గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని మండల అభివద్ధి అధికారి ఐదం రాజు అన్నారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ తొలి ఉప ప్రధాని, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సేవలు అదర్శనీయమని పలువురు ప్రముఖులు అన్నారు. బుధవారం ఆయన జయంతి సందర్భంగా జిల్లాలో జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలవేసినివాళులు అర్పించారు. వివరాలు ఇవి..

అమలాపురం స్థానిక గడియారం సెంటర్ వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహా నికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బొమ్మి ఇజ్రాయేల్, పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్రమణి, చెల్లుబోయిన శ్రీనివాసు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** జొన్నాడలో అరుంధతి యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమలో ఎపి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **కొత్తపేట** జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కొత్తపేట రెడ్డప్ప వారి పేటలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షులు ఉంద్రాజవరపు ప్రసాద్ తిల్లమ్మ చెరువు, మరియు పోలమ్మ చెరువు దగ్గర జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోకెవిపిఎస్ నాయకులు ట్రజరర్ వై.బాలరాజు, వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల వెంకటేష్, సిఐటియు నాయకుడు ఉందుర్తి జాన్సన్ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** మండలంలో వివిధ గ్రామాల్లో ఉన్న జగ్జీవన్ రామ్ జయంతిని మురమళ్ళ-ఎం పి పి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఐ. పోలవరం మండల శాఖ అధ్యక్షులు గంటా సూర్య చంద్ర రావు, ప్రధాన కార్యదర్శి మడికి నాగ భూషణం, రేవు అప్పలస్వామి, ఐ.పోలవరం హైస్కూల్ పాఠశాల హెచ్ఎం వీధి సురేష్ బాబు, టి దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.**రామచంద్రాపురం** నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం పట్టణంలోని స్టిల్ వెల్ పేట, నరసపురపు పేట,, లలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలయికృష్ణ పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో రామచంద్రపురం పురపాలక సంఘం చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని,స్థానిక ప్రజాప్రతినిధులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అయినవిల్లి మండల శాఖ ఆధ్వర్యంలో శానపల్లిలంకలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, అయినవిల్లి మండల శాఖ అధ్యక్షులు జనిపల్లి భీమారావు తదితరులు పాల్గొన్నారు. తొత్తరముడి చెరువు సెంటరో జగజ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహావిష్కరణలు జరిగాయి. పి.గన్నవరం నియోజకవర్గం ఎంఎస్‌పి ఇంచార్జ్ నేదునూరు వెంకట్రావు నాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. **ఉప్పలగుప్తం** జగ్జీవన్ రామ్ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు అన్నారు. ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాదిగల పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేశారు. ఆయా గ్రామాలలో జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. **కపిలేశ్వరపురం** మండలంలోని పలు గ్రామాల జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి సూర్యనారాయణమూర్తి, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ముమ్మిడివరంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



శానపల్లిలంకలో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నేరాలు ఘోరాలు

పాము కాటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సీతానగరం

శింగవరానికి చెందిన చొక్కా శ్రీనివాస్ పాముకాటుకు గురై మృతి చెందారు. వివరాలు ఇవి.. మంగళవారం ఉదయం శ్రీనివాస్ మొక్కజొన్న పంట కోతకు వెళ్లారు. ఈ సమయంలో అతనిని పాము కాటు వేసింది. ప్రథమ చికిత్స నిమిత్తం సీతానగరం పిహెచ్‌సికి తీసుకు వెళ్లారు. అనంతరం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందారు. శ్రీనివాస్ కుమారుడు బాలమురళీకృష్ణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ గోవింద రాజు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

103 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

- రూ.8,90,000 జరిమానా
- 14 మందికి ఏడు రోజుల జైలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగర పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 103 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ డిఎస్‌పి ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత15 రోజులుగా నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా 103 మంది పట్టుబడ్డారని, వీరిని నాలుగవ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొతంగా రూ 8,90,000 జరిమానా విధించడంతో పాటుగా 14 మందికి 7 రోజుల పాటు జైలు శిక్ష విధించినట్టు తెలిపారు. ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు పర్యవేక్షణలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నమోదు చేస్తున్నట్టు తెలిపారు. ఎవరు ముందు చేసి వాహనాల నడపకూడదు అన్నారు

బెదిరింపులకు పాల్పడిన వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి-రాజోలు

విలేకరుల మంటూ బియ్యం వ్యాపారులను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను తాటిపాక ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బుధవారం తాటిపాక సెంటర్ లో బియ్యం దుకాణం వద్దకు ముగ్గురు వ్యక్తులు వెళ్లి నువ్వు నకిలీ బియ్యం అమ్ముతున్నావని మాకు సమాచారం వచ్చింది. నువ్వు డబ్బులు ఇవ్వకపోతే నీ అంతు చూస్తాము అంటూ బెదిరించారు.దీంతో వ్యాపారి చేగొండి శ్రీనివాస్ మీకు డబ్బులు ఎందుకు ఇవ్వాలని వారిని ప్రశ్నించారు.ఈ విషయాన్ని తాటిపాక ఛాంబర్ అధ్యక్షుడు అడబాల దొరబాబుకు తెలిపారు. అయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులను చూసి ఒక వ్యక్తి పారిపోగా మిగిలిన ఇద్దరిని వారు ఉపయోగించిన కారును పోలీసులకు అప్పగించారు గత కొంతకాలంగా వీరు వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు కొందరు వ్యాపారస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నకిలీ విలేకరులు భీమవరానికి చెందిన తాతారావు, ప్రశాంత్ గా గుర్తించినట్లు సమాచారం.



గొలుసు దొంగలను పోలీసులుకు అప్పగిస్తున్న స్థానికులు

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీకి యత్నం

- వెంబడించి పట్టుకున్న స్థానికులు
- కోరంగి పోలీసుల కు అప్పగింత

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్ళరేవు మండలం తాళ్ళరేవు మార్కెట్ వీధికి చెందిన సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు మెడలో బంగారు చైన్‌ను లాక్కుని ఇద్దరు యువకులు బైక్ పై పరారయ్యారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు అంకాడి పాపయమ్మ అనే వద్ధురాలు వెంకన్న బాబు గుడి ఎదురుగా ఉన్న వీధి నుంచి ఇంటికి వస్తూ ఉండగా మోటార్ సైకిల్‌పై ఇద్దరు యువకులు ఆమె మెడలోని గొలుసు లాక్కొని పరారైనట్లు స్థానికులు తెలిపారు. గుడి ఎదురుగా ఉన్న ఐరన్ అండ్ సిమెంట్ షాపులో పనిచేస్తున్న కార్మికులు పరారవుతున్న యువకులను వెంబడించి పట్టుకున్నారు. స్థానికులు ఆ ఇద్దరి యువకులకు దేహశుద్ధి చేసి కోరంగి పోలీసులకు అప్పగించారు. ఒక ఏడాదికాలంగా తాళ్లరేవు మండలంలో పలు చోరీలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో తాళ్ళరేవు పోస్ట్ ఆఫీస్ ఎదురుగా 60 ఏళ్ల వృద్ధురాలు మెడలో నుంచి గొలుసు దోచుకుని ఇద్దరు యువకులు బైక్ పై పరారయ్యారు. అదేవిధంగా నీలపల్లి ఆదర్శ ప్రభుత్వ పాఠశాల లో వంట మనిషి మెడలో నుంచి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు గొలుసు లాక్కుని పరారయ్యారు. చొల్లంగి వద్ద ఒక మహిళ చేతిలోని బ్యాగ్ లాక్కుని పరారయ్యారు. ఇటువంటి సంఘటనలు మండలంలో పునరావతం అవుతున్నా కోరంగి పోలీసులు చర్యలు చేపట్టడం లేదని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

సారా కేసుల్లో నిందితుల బైండోవర్

ప్రజాశక్తి -దేవరపల్లి

సారా కేసుల్లో పదిమంది పాత నిందితులను సత్ప్రవర్తన కోసం స్థానిక దేవరపల్లి మండల తహాశీల్దార్ ఎం.రామకష్ణ ఎదుట మంగళవారం బైండోవర్ చేసినట్టు దేవరపల్లి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దిమ్మల సుధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాదికి రూ.లక్ష ష్యూరిటీతో సెక్షన్ 109 ప్రకారం బైండోవర్ చేసినట్లు చెప్పారు.

యానాం వార్తలు



నివాళులర్పిస్తున్న డిడి రవిశంకర్, ఎస్‌పి రఘునాయగన్, పట్టణ ప్రముఖులు

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో యానాం బైపాస్ బీమ్‌నగర్ సమీపంలో జగజీవన్ రామ్ విగ్రహానికి హెల్త్ డిడి.రవిశంకర్, ఎస్‌పి బి.రఘు నాయగన్, పొనుగుమట్ల విష్ణుమూర్తులు, ఇందుకూరి రామకృష్ణ, పండు సిద్ధార్థ కుమార్, ప్రకాష్, లంక బంగారం, కాపవటి నివాళులర్పించారు.



విద్యార్థులకు నీటి సంరక్షణ పై అవగాహన కల్పిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు

నీటి సంరక్షణ అందరి బాధ్యత

నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జన విజ్ఞాన వేదిక పర్యావరణవేత్త కె మత్యుంజయరావు అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా నీటి సంరక్షణ అనే అంశంపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీరు లేకపోతే జీవం లేదని, నీటిని సంరక్షించి భావితరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు.రాష్ట్ర పర్యావరణ విభాగ కన్వీనర్ కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ భారత జనాభా పెరుగుతున్న నేపథ్యంలో నీటి ఆవశ్యకత పెరిగిందని, భూగర్భ జలాల మట్టం పెరగాలని, ఇంకుడు గుంతలను తవ్వాలని, ఇలాంటి వాటిపై ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వివిపి రాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయ వీరన్,కాశీ జానకి రాముడు, కరుణ, రాధా కుమారి, పి దేవి, జి శాంతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యాధికారిగా యానాం యువతి దుర్గా భవాని

కేంద్ర కార్మిక సంక్షేమ శాఖ విభాగంలో చెన్నై సెంట్రల్ లేబర్ మెడికల్ ఆఫీసర్‌గా యానాం యువతి డాక్టర్ మేడా దుర్గాభవానిని నియమించారు. ఈ మేరకు భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ అండర్ సెక్రటరీ దిలీప్ కుమార్ సాహూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. డాక్టర్ మేడా దుర్గా భవాని యానాం ఫరంపేట ప్రైమరీ స్కూల్‌లో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుకుందని, ఆరోవ తరగతి నుండి పదవ తరగతి వరకు నవోదయ విద్యాలయంలో చదివిందని తండ్రి మేడా సింహాద్రి తెలిపారు.



డాక్టర్ మేడా దుర్గాభవాని

పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

పుస్తక పఠనం కూడా ఒక ముఖ్యమైన మెదడు వ్యాయామం కాబట్టి పిల్లలు పుస్తకాలు చదవడానికి ఇష్టపడేలా పెద్దలు చేయాలని గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లల్లో పఠ ణాభిమానాన్ని ప్రేరేపించడానికి, పిల్లల పుస్తకాలపై దష్టిని ఆకర్షించడానికి 1962 నుండి ఏప్రిల్ 2న అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. బాల్యదశ నుంచి ప్రపంచాన్ని అర్థం చేసుకునేందుకు పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పుస్తక పఠనం వల్ల బాలలలో పదజాలాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రాపంచిక వాస్తవాలనుండి లేదా వారి క్లిష్ట పరిస్థితుల నుండి తప్పించుకునే భావాన్ని పుస్తకాలు అందిస్తాయని అన్నారు. భవిష్యత్ యువ మనస్సులను రూపొందించడానికి పుస్తక పఠనం ఎంతో అవసరమని సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా బాల బాలికలకు పుస్తకాలు బహుకరించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ వెంకటరమణ, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

సమతులాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

బాల్యం నుంచి పిల్లలకు అధిక పోషక విలువలు గల సమతుల్య ఆహారాన్ని అందించడంతో ఆరోగ్యంగా ఉంటారని పోషకాహార నిపుణులు పి.పార్థసారథి పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లలు ఇష్టపడే జంక్ ఫుడ్ పిల్లల దరిచారనివ్వరాదని అన్నారు. నూడుల్స్, సమోసా , కేకులు, పిజ్జా, బర్గర్లు, చిప్స్ వంటివి పిల్లలకు అలవాటు చేయకూడదని అన్నారు. ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలనే పిల్లలకు అందివ్వాలని, బయట వాటిని పెట్టరాదు అని అన్నారు. ఇలా చేయడం వలన జ్ఞాపకశక్తి తగ్గడంతో పాటు పలు రకాల అనారోగ్య రుగ్మతలకు గురవుతారని వివరించారు. అధిక పోషకాహార విలువలు గల ఆహార పదార్థాలను ఆహారంగా పిల్లలకి అందివ్వాలని పార్థసారథి సూచించారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్. శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు చార్జీల్లో రాయితీలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

వృద్ధులలో అధికులు దారిద్ర రేఖకు దిగువన ఉన్నందున కేంద్ర ప్రభుత్వం సానుభూతితో స్పందించి వద్ధుల రైలు ప్రయాణ రాయితీలను తిరిగి పునరుద్ధ రించాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధ రాజు సత్యనారాయణ రాజు కోరారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ సిటిజన్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం వద్ధుల రైలు ప్రయాణ చార్జీల రాయితీని రద్దు చేసిందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే వృద్ధులలో 95 శాతం పేదవారేనని అన్నారు. వివిధ రకాల అనారోగ్య కారణాలతో పట్టణాలు, నగరాలలో లభించే వైద్య చికిత్స కోసం రైల్వే రాయితీలు ఎంతో ఉపయుక్తంగా ఉండేవని అన్నారు. రైళ్లలో వద్ధులు ప్రయాణించాలంటే ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నందున రాయితీని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సత్యనారాయణ రాజు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులు ఆమోదించారు. కార్యక్రమంలో రేలంగి బాపిరాజు, అడబాల రత్న ప్రసాద్, గల్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ
టవర్ ఎక్కిన యువకుడు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల ఏలేశ్వరం నగర పంచాయతీ మాస్టర్ డ్రెయిన్ నిర్మాణాలు నిమిత్తం ఆక్రమణల తొలగింపులో తనకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ న్యాయం చేయాలంటూ దిబ్బల పాలెంకు చెందిన శిడగం శ్రీనివాస్ సెల్ టవర్ ఎక్కాడు. దీంతో సుమారు 6 గంటల పాటు ఉత్కంఠత నెలకొంది. ఎంతోకాలంగా లింగంపర్తి రోడ్ లో షాపులు నిర్మించుకుని అద్దెకిచ్చి వచ్చే అద్దెతో తన కుటుంబం జీవిస్తున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు. సంఘటన స్థలానికి ప్రతిపాడు సీఐ ఆర్.కిషోర్ బాబు తన సిబ్బందితో చేరుకుని టవర్ దిగాలని ఫోన్ చేసిన ఫలితం లేకపోయింది. దీంతో సీఐ స్వయంగా టవర్ పైకి ఎక్కి బాధితుని వద్దకు చేరుకుని న్యాయం జరిగేలా చూస్తానని రెండు గంటలపాటు బతిమాలిన తమకు న్యాయం చేస్తామని లిఖిత పూరకంగా హామీ ఇచ్చేవరకు దిగేది లేదని బాధితులు చెప్పాడు. మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది కూడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఉదయం 11 గంటల నుంచి ఐదు గంటల వరకు కిందకు దిగేది లేదని భీష్మంచి కూర్చున్నాడు. కమిషనర్ ఆక్రమణ తొలగింపు విషయంపై బాధితులు కోర్టుకు వెళ్లారని, కోర్టు ఆదేశాల ప్రకారం న్యాయం చేస్తామని తెలిపారు. ఎట్టకేలకు సాయంత్ర 5 గంటలకు బాధితుడు టవర్ దిగడంతో వైద్యం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




సెల్ టవర్‌పై ఎక్కిన యువకుడితో టవర్ పైకెక్కి చర్చలు జరుపుతున్న సీఐ కిషోర్

వెయిట్ లిఫ్టింగ్‌లో మహిళల ప్రతిభ అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

శారీరక బలాన్ని పెంపొందించడానికి తోడ్పడే వెయిట్ లిఫ్టింగ్‌లో కూడా మహిళలు పాల్గొని పలు పతకాలు సాధించడం హర్షణీయమని ప్రముఖ క్రీడాకారుడు, దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ అన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల పాట్నాలో జరిగిన మహి ళల వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్లో రజిత పతకం సాధించిన కాదులూరి అభిషిక్త అభినందన సభ నిర్వహించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్లు బలం అథ్లెటిక్స్ లో కీలకమన్నారు. వెయిట్ లిఫ్టింగ్ లో శిక్షణ వలన ఆత్మవిశ్వాసం తో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రముఖ సామాజిక వేత్త రాజారపు మహేష్ మాట్లాడుతూ భువనేశ్వర్‌లో సోషియాలజీ ఆనర్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అభిషిక్త బుద్ధగయలో జరిగిన జూనియర్ నేషనల్ టోర్నమెంట్లో కాంస్య, ఇండోర్లో జరిగిన యూత్ నేషనల్ టోర్నమెంట్‌లో కాంస్య పతకాన్ని సాధించిందన్నారు. ఈ సందర్భంగా మహేష్ అభిషిక్తకు రూ.ఐదువేల బహుమతిగా అందజేశారు. అనంతరం అభిషిక్త మాట్లాడుతూ తాను ఇప్పటికే జాతీయ స్థాయిలో ఎనిమిది సార్లు వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని పురస్కారాలు అందుకున్నట్లు తెలిపారు. పెద్దల ఆశీస్సులతో వెయిట్ లిఫ్టింగ్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో అభిషిక్తను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ఎస్.శ్రీ నగేష్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా, అడబాల సత్యనారాయణ, రాఘవరావు పాల్గొన్నారు.



సెల్ టవర్‌పై ఎక్కిన యువకుడితో టవర్ పైకెక్కి చర్చలు జరుపుతున్న సీఐ కిషోర్

యదార్ధ సంఘటనే 'వారెవ్వా జతగాళ్లు' చిత్రం

ప్రజాశక్తి - సామర్లకోట

తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఒక యదార్ధ గాథ ఆధారంగా రూపొందించిన చిత్రమే వారెవ్వా జతగాళ్లు చిత్రమని చిత్ర దర్శకులు సలాది సత్య, హీరో పిట్టా లక్ష్మణ్ (సతీష్) అన్నారు. సామర్లకోట పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల వద్ద గల చిత్ర హీరో లక్ష్మణ్ గహంలో "వారెవ్వా జతగాళ్లు' చిత్ర పోస్టల్ ఆవిష్కరణపై బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్య మాట్లాడుతూ ఎవరు ఊహించని రీతిలో తమిళ నాడు రాష్ట్రంలో జరిగిన ఒక యదార్ధ గాధను ఈ చిత్రంగా రూపొందిం చామన్నారు. చిత్రం గ్రాఫిక్స్ దాదాపుగా పూర్తవుగా ప్రస్తుతం చిత్రం సెన్సార్ బోర్డు లో ఉందన్నారు. త్వరలోనే విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రం కుటుంబాలతోపాటు హాయిగా చూసి ఆనందించేలా ఉంటుందని, పజలు చిత్రాన్ని ఆదరించాలని కోరారు. పెద్దాపురం మహారాణి కళాశాలలో చదువు కున్న తాను ఇదే కళాశాలలో ఫిలిం అకాడమీ నిర్వహిస్తూ ఇంకా ఉభయగోదావరి జిల్లాలో ఉన్న పేద కళాకారులకు తన వంతు ప్రోత్సాహం అందిస్తూ సినీ రంగంలో ప్రవేశానికి అవకాశాలు కల్పించనున్నట్టు దర్శకులు సత్య చెప్పారు. కాగా సమావేశంలో హీరో లక్ష్మణ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి నటనపై ఆసక్తితో తాను పెద్దాపురంలో ఎస్ఎస్ ఫిలిం అకాడమీ లో జరిగిన ఫిల్మ్ ఎడిషన్‌లో పాల్గొని తన ప్రదర్శన వీడియోలు దర్శకులు సత్యకు అందించగా ఆయన తనకు అవకాశం ఇస్తూ, 7 నెలల పాటు నటనలో శిక్షణ ఇచ్చి, తనకు హీరో పాత్రను అందించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.
అనంతరం ముఖ్య అతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, చిత్ర బృందం "వారెవ్వా జతగాళ్ళు" చిత్రం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మరో సినీ దర్శకులు కెబి ఆనంద్, దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజేష్, పలువురు కౌన్సిలర్లు, కళాకారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హీరో పిట్టా లక్ష్మణ్ (సతీష్)

నూకాలమ్మ హుండీల ఆదాయం రూ 16. 34 లక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం కాండ్రకోటలోని నూకాలమ్మ అమ్మవారి ఆలయ హుండీ లను బుధవారం లెక్కించగా రూ 16 లక్షల 34, వేల 733 ఆదాయం సమకూరిందని ఆలయ ఇఒ తలాటు వెంకట సూర్య నారాయణ తెలిపారు. దేవదాయ ధర్మా దాయ శాఖ నియమించిన తనిఖీ అధికారి చల్లా ఉదయ్ కుమార్ బాబు సమక్షంలో 20 రోజులకు సంబంధించి హుండీలను తెరిచి లెక్కింపు జరిపారన్నారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ గవరసాన వీరస్వామి (బాబ్జి) జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, జోకా నానాజీ, పల్లా గంగారావు, కమిటీ సభ్యులు బావిశెట్టి గంగరాజు, రొంగల తమ్మారావు, లక్కాకుల కష్ణ, వేమవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



హుండీల ఆదాయం లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది



సమావేశంలో మాట్లాడుతున్న రవిశంకర్ పట్నాయక్

ఆటిజం రుగ్మత ఉన్నవారికి చట్టరీత్యా రక్షణ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఆటిజం వైకల్యం ఉన్న వ్యక్తులందరికీ అన్ని మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛ, స్వాభావిక విలువలను మెరుగుపరచేలా చట్టరీత్యా రక్షణ కల్పించినట్టు న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆటిజం అనేది జీవితకాల సంక్లిష్ట పరిస్థితి అని ఇది బాల్యంలో వ్యక్తమయి జీవితాంతం కొనసాగుతుందన్నారు. ఆటిజం బారిన పడిన పిల్లలు సరిగ్గా మాట్లాడలేరని, చదవలేరని అన్నారు. బాలికలతో పోలిస్తే బాలురలో నాలుగు రెట్లు ఎక్కువ అన్నారు. ఇది జన్యుపరమైన కారణాలవల్ల వస్తున్నట్లు వైద్య పరిశోధకులు గుర్తించారన్నారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ గౌరీశేఖర్

బూస్టర్ డోస్ విధిగా వేయించుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

కోవిడ్ కేసులు నానాటికి పెరుగుతున్నందున ముఖ్యంగా వృద్ధులు బూస్టర్ డోస్ వేయించుకోవాలని డాక్టర్ గౌరీ శేఖర్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ గా పిలువబడుతున్న ఎక్స్ బి బి 1.16 కొత్త వేరియంట్ దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు వార్తలు వస్తునందున అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరంతో పాటు జలుబు, దగ్గు వంటి లక్షణాలు ఉన్నవారు ఇతరులకు దూరంగా ఉండాలన్నారు. కొత్త వేరియంటును నిరోధించడానికి గాను రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వద్ధులు, తీవ్రమైన జబ్బులతో బాధపడే ఇతరులు తప్పని సరిగా బూస్టర్ డోస్ వేయించుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ విధిగా మాస్క్ ధరించాలని డాక్టర్ గౌరీ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ ,రాఘవరావు, రేలంగి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు స్కూళ్లలో పేద విద్యార్థులకు ఉచిత విద్య

ప్రజాశక్తి-మండపేట

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రయివేటు స్కూల్లో ఉచితంగా చదువుకునే అవకాశం పేద విద్యార్థులకు కల్పిస్తున్నట్లు మండల విద్యా శాఖాధికారి నాయుడు రామచంద్రరావు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ద్వారా ప్రతి ప్రయివేటు స్కూల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాల్సి వుంటుందన్నారు. అయితే కేవలం 1 వ తరగతి విద్యార్థులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, ప్రతి ఏటా ఒకటో తరగతి చదువుకునే విద్యార్థులకు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం వుందన్నారు. లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులకు స్కూళ్లను కేటాయిస్తారన్నారు. ఏడాదికి రూ.లక్షా 20 వేల ఆదాయం దాటని ప్రతి ఒక్కరూ ఈ పథకంలో పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ముందుగా విద్యార్థి ఏదైనా మీ సేవా కేంద్రానికి వెళ్లి తన పేరును రిజిష్టర్ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం వున్నట్లు చెప్పారు.

'శ్యాప్' అధ్యక్షునికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలో హోటల్ ప్రారంభోత్సవానికి వచ్చిన శ్యాప్ అధ్యక్షుడు, వైసిపి యువజనసంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఆ పార్టీ నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మున్సిల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు, తోట పద్వీరాజ్, పలువురు పార్టీ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో జ్ఞాపికను అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైసిపి నాయకులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఎన్నికలకు టిడిపి శ్రేణులు సన్నద్ధమవ్వాలని పిలుపు

ప్రజాశక్తి-కొత్తపేట

ఏడాది లోపులోనే ఎన్నికలు సమీపిస్తున్నందున టిడిపి శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు కోరారు. మండల పరిధిలోని వానపల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వీరన్న అధ్యక్షతన గ్రామ పార్టీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ సంబంధించి వానపల్లి గ్రామంలో 12 బూత్‌ల్లో పూర్తిస్థాయిలో బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు ఓటర్ వెరిఫికేషన్ లో పాల్గొన్నందుకు అభినందించారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.